"మురళి సారము"

07-04-25 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

**"మధురమైన పిల్లలూ - అన్నింటికన్నా మంచి దైవీ గుణము శాంతిగా ఉండడము, ఎక్కువగా శబ్దములోకి రాకుండా ఉండడము, మధురముగా మాట్లాడడము, పిల్లలైన మీరు ఇప్పుడు టాకీ నుండి మూవీలోకి, మూవీ నుండి సైలెన్స్ లోకి వెళ్తారు, అందుకే ఎక్కువగా శబ్దములోకి రాకండి"**

**ప్రశ్న:-** ఏ ముఖ్యమైన ధారణ ఆధారముతో సర్వ దైవీ గుణాలు స్వతహాగానే వస్తూ ఉంటాయి?

**జవాబు:-** ముఖ్యమైనది పవిత్రత యొక్క ధారణ. దేవతలు పవిత్రముగా ఉంటారు, అందుకే వారిలో దైవీ గుణాలు ఉన్నాయి. ఈ ప్రపంచములో ఎవరిలోనూ కూడా దైవీ గుణాలు ఉండవు. రావణ రాజ్యములో దైవీ గుణాలు ఎక్కడి నుండి వస్తాయి? రాయల్ పిల్లలైన మీరు ఇప్పుడు దైవీ గుణాలను ధారణ చేస్తున్నారు.

**పాట:- భోళానాథుని కన్నా అతీతమైనవారు...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. ఎవరితోనైనా సరే చాలా నమ్రతతో మరియు మెల్లగా మాట్లాడాలి. మాట-వ్యవహారము చాలా మధురముగా ఉండాలి. నిశ్శబ్దమైన వాతావరణము ఉండాలి. ఏ శబ్దము లేకపోతే సేవలో సఫలత లభిస్తుంది.
2. సత్యాతి-సత్యమైన ప్రేయసులుగా అయి ఒక్క ప్రియుడినే స్మృతి చేయాలి. స్మృతి చేసే సమయములో ఎప్పుడూ కళ్ళు మూసుకుని, తల దించుకుని కూర్చోకూడదు. దేహీ-అభిమానులుగా అయి ఉండాలి.

**వరదానము:- సర్వ ఖజానాలను స్వయం పట్ల మరియు ఇతరుల పట్ల ఉపయోగించే అఖండ మహాదానీ భవ**

ఏ విధంగా తండ్రి భాండాగారము సదా నడుస్తూనే ఉంటుందో, రోజూ ఇస్తూనే ఉంటారో, అలా మీది కూడా అఖండ భాండాగారము నడుస్తూ ఉండాలి ఎందుకంటే మీ వద్ద జ్ఞానము, శక్తులు, సంతోషాల యొక్క సంపన్నమైన భాండాగారాలు ఉన్నాయి. వీటిని మీతోపాటు ఉంచుకోవటములో లేక ఉపయోగించటములో ఎటువంటి ప్రమాదమూ లేదు. ఈ భాండాగారము తెరిచి ఉంచినట్లయితే దొంగలు రారు. మూసి ఉంచితే దొంగలు వస్తారు. అందుకే రోజూ మీకు లభించిన ఖజానాలను చూసుకోండి మరియు వాటిని స్వయం పట్ల మరియు ఇతరుల పట్ల ఉపయోగించండి, అప్పుడు అఖండ మహాదానులుగా అవుతారు.

**స్లోగన్:- విన్నదానిని మననము చేయండి, మననము చేయడము ద్వారానే శక్తిశాలిగా అవుతారు.**

**<u>అవ్యక్త సూచనలు</u>**

**కంబైండ్ రూపము యొక్క స్మృతి ద్వారా సదా విజయులుగా అవ్వండి**

సేవ మరియు స్థితి, తండ్రి మరియు మీరు, ఇది కంబైండ్ స్థితి. కంబైండ్ సేవ చేసినట్లయితే సదా ఫరిశ్తా స్వరూపాన్ని అనుభవము చేస్తారు. సదా తండ్రితో పాటు ఉన్నాము మరియు వారి సహచరులుగా కూడా ఉన్నాము - ఈ డబల్ అనుభవము ఉండాలి. స్వయము యొక్క లగనములో సదా తోడును అనుభవము చేయండి మరియు సేవలో సదా సహచరుడిని అనుభవము చేయండి.

"మురళి సారము"

08-04-25 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

**"మధురమైన పిల్లలూ - సర్వోత్తమ యుగము ఈ సంగమము, ఈ సమయములోనే ఆత్మలైన మీరు పరమాత్మ తండ్రిని కలుసుకుంటారు, ఇదే సత్యాతి-సత్యమైన కుంభ మేళ"**

**ప్రశ్న:-** ఏ పాఠాన్ని తండ్రి మాత్రమే చదివిస్తారు, మనుష్యులెవ్వరూ చదివించలేరు?

**జవాబు:-** దేహీ-అభిమానులుగా అయ్యే పాఠాన్ని ఒక్క తండ్రియే చదివిస్తారు, ఈ పాఠాన్ని దేహధారులెవ్వరూ చదివించలేరు. మొట్టమొదట మీకు ఆత్మ జ్ఞానము లభిస్తుంది. మీకు తెలుసు - ఆత్మలమైన మనము పరంధామము నుండి పాత్రధారులుగా అయి పాత్రను అభినయించడానికి వచ్చాము, ఇప్పుడు నాటకము పూర్తవుతుంది, ఈ డ్రామా తయారై, తయారుచేయబడినది, దీనిని ఎవ్వరూ తయారుచేయలేదు, అందుకే దీనికి ఆది మరియు అంతిమము లేవు.

**పాట:- మేల్కొండి ప్రేయసులారా మేల్కొండి...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. పురుషోత్తములుగా అయ్యేందుకు కనిష్టులుగా తయారుచేసే ఆసురీ విషయాలు ఏవైతే ఉంటాయో, వాటిని వినకూడదు. ఒక్క తండ్రి నుండే అవ్యభిచారీ జ్ఞానాన్ని వినాలి.
2. నష్టోమోహులుగా అయ్యేందుకు దేహీ-అభిమానులుగా అయ్యే పూర్తి-పూర్తి పురుషార్థము చేయాలి. ఇది పాత, దుఃఖము ఇచ్చే ప్రపంచము అని బుద్ధిలో ఉండాలి, దీనిని మర్చిపోవాలి. దీనిపై అనంతమైన వైరాగ్యము ఉండాలి.

**వరదానము:- సంగమయుగము యొక్క సర్వ ప్రాప్తులను స్మృతిలో ఉంచుకుని ఎక్కే కళను అనుభవం చేసే శ్రేష్ఠ ప్రారబ్ధ భవ**

పరమాత్మ మిలనము మరియు పరమాత్మ జ్ఞానము యొక్క విశేషత ఏమిటంటే - అవినాశీ ప్రాప్తులు లభించడము. సంగమయుగము పురుషార్థీ జీవితము మరియు సత్యయుగము ప్రారబ్ధీ జీవితము అని కాదు. సంగమయుగము యొక్క విశేషత ఏమిటంటే - ఒక్క అడుగు వేయండి మరియు వేలాది అడుగులను ప్రారబ్ధముగా పొందండి. కావున మీరు కేవలం పురుషార్థులు కారు, మీరు శ్రేష్ఠ ప్రారబ్ధులు - ఈ స్వరూపాన్ని సదా ఎదురుగా ఉంచుకోండి. ప్రారబ్ధాన్ని చూస్తూ సహజముగానే ఎక్కే కళను అనుభవము చేస్తారు. "పొందవలసిందేదో పొందేసాము" - ఈ పాటను పాడుతూ ఉన్నట్లయితే గుటకలు మింగడము మరియు కునుకుపాట్లు పడడము నుండి రక్షింపబడతారు.

**స్లోగన్:- బ్రాహ్మణుల శ్వాస ధైర్యము, దీని ద్వారా కఠినాతి కఠినమైన కార్యాలు కూడా సహజమవుతాయి.**

**<u>అవ్యక్త సూచనలు</u>**

**కంబైండ్ రూపము యొక్క స్మృతి ద్వారా సదా విజయులుగా అవ్వండి**

బ్రహ్మాబాబాను చూసారు కదా, వారు తండ్రితోపాటు స్వయాన్ని సదా కంబైండ్ రూపములో అనుభవము చేసారు మరియు చేయించారు. ఈ కంబైండ్ స్వరూపాన్ని ఎవ్వరూ వేరు చెయ్యలేరు. ఇటువంటి సుపుత్రులైన పిల్లలు సదా స్వయాన్ని తండ్రితో పాటు కంబైండుగా అనుభవము చేస్తారు. వారిని వేరు చేసే శక్తి ఏదీ లేదు.

09-04-25 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

**"మధురమైన పిల్లలూ - ప్రతి ఒక్కరి నాడిని చూసి మొదట వారికి అల్ఫ్ (భగవంతుడి) పై నిశ్చయమును కలిగించండి, ఆ తర్వాత ముందుకు వెళ్ళండి, అల్ఫ్ (భగవంతుడి) పై నిశ్చయము లేకుండా జ్ఞానము ఇవ్వడమంటే సమయాన్ని వ్యర్థము చేయడమే"**

**ప్రశ్న:-** ఏ ఒక్క ముఖ్యమైన పురుషార్థము స్కాలర్‌షిప్ తీసుకునేందుకు అధికారులుగా తయారుచేస్తుంది?

**జవాబు:-** అంతర్ముఖత. మీరు చాలా అంతర్ముఖులుగా ఉండాలి. తండ్రి అయితే కళ్యాణకారి. కళ్యాణము కొరకే సలహా ఇస్తారు. అంతర్ముఖీ యోగీ పిల్లలు ఎవరైతే ఉంటారో వారు ఎప్పుడూ దేహాభిమానములోకి వచ్చి అలగడము లేదా గొడవ పడడము చేయరు. వారి నడవడిక చాలా రాయల్‌గా, హుందాగా ఉంటుంది. వారు చాలా తక్కువగా మాట్లాడుతారు, యజ్ఞ సేవలో అభిరుచి కలిగి ఉంటారు. వారు జ్ఞానము ఎక్కువగా మాట్లాడుతూ, మాట్లాడుతూ ఉండరు, స్మృతిలో ఉంటూ సేవ చేస్తారు.

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. యోగములో చాలా శ్రమ ఉంది, అందుకే కర్మలలో ఎంత సమయము తండ్రి స్మృతి ఉంటుంది అని ప్రయత్నించి చూడాలి! స్మృతిలో ఉండడములోనే కళ్యాణము ఉంది, మధురమైన ప్రియుడిని చాలా ప్రేమతో స్మృతి చేయాలి, స్మృతి చార్టు పెట్టుకోవాలి.
2. సూక్ష్మమైన బుద్ధితో ఈ డ్రామా రహస్యాన్ని అర్థం చేసుకోవాలి. ఇది చాలా-చాలా కళ్యాణకారి డ్రామా, మనము ఏదైతే మాట్లాడుతామో లేదా చేస్తామో అది మళ్ళీ 5 వేల సంవత్సరాల తర్వాత రిపీట్ అవుతుంది. దీనిని యథార్థముగా అర్థం చేసుకుని సంతోషముగా ఉండాలి.

**వరదానము:- తమ శ్రేష్ఠ జీవితము ద్వారా పరమాత్మ జ్ఞానము యొక్క ప్రత్యక్ష ప్రూఫ్‌ను చూపించే మాయాప్రూఫ్ భవ**

స్వయాన్ని పరమాత్మ జ్ఞానము యొక్క ప్రత్యక్ష ప్రమాణముగా లేక ప్రూఫ్‌గా భావించడము ద్వారా మాయాప్రూఫ్‌గా అయిపోతారు. మీ శ్రేష్ఠ పవిత్ర జీవితమే ప్రత్యక్ష ప్రూఫ్. అసంభవము నుండి సంభవమైన అన్నింటికంటే పెద్ద విషయమేమిటంటే - ప్రవృత్తిలో ఉంటూ పర వృత్తిలో ఉండడము, దేహము మరియు దైహిక ప్రపంచపు సంబంధాల నుండి అతీతముగా ఉండడము. పాత శరీరము యొక్క నేత్రాలతో పాత ప్రపంచము యొక్క వస్తువులను చూస్తూ కూడా చూడకుండా ఉండడము అనగా సంపూర్ణ పవిత్ర జీవితములో నడుచుకోవడము - ఇదే పరమాత్మను ప్రత్యక్షము చేసేందుకు లేక మాయా ప్రూఫ్‌గా అయ్యేందుకు సహజ సాధనము.

**స్లోగన్:- అటెన్షన్ రూపీ కాపలాదారుడు సరిగ్గా ఉన్నట్లయితే అతీంద్రియ సుఖము యొక్క ఖజానాను పోగొట్టుకోలేరు.**

**<u>అవ్యక్త సూచనలు</u>**

**కంబైండ్ రూపము యొక్క స్మృతి ద్వారా సదా విజయులుగా అవ్వండి**

బాబాను సహచరునిగా అయితే చేసుకున్నారు, ఇప్పుడు వారిని కంబైండ్ రూపములో అనుభవము చెయ్యండి మరియు ఈ అనుభవాన్ని పదే-పదే స్మృతిలోకి తీసుకువస్తూ, తీసుకువస్తూ స్మృతి స్వరూపులుగా అవ్వండి. పదే-పదే చెక్ చేసుకోండి - కంబైండుగా ఉన్నానా, వారి నుండి పక్కకు అయితే రాలేదు కదా? ఎంతగా కంబైండ్ రూపము యొక్క అనుభవము పెరుగుతూ ఉంటుందో అంతగా బ్రాహ్మణ జీవితము చాలా ప్రియమైనదిగా, మనోరంజకమైనదిగా అనుభవమవుతుంది.

"మురళి సారము"

10-04-25 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

**"మధురమైన పిల్లలూ - మీ ఉన్నతి కొరకు ప్రతి రోజూ లెక్కాపత్రము వ్రాయండి, రోజంతటిలో నడవడిక ఎలా ఉంది, చెక్ చేసుకోండి - యజ్ఞము పట్ల నిజాయితీగా ఉన్నానా?"**

**ప్రశ్న:-** ఏ పిల్లల పట్ల తండ్రికి చాలా గౌరవము ఉంది? ఆ గౌరవానికి గుర్తు ఏమిటి?

**జవాబు:-** ఏ పిల్లలైతే తండ్రితో సత్యముగా ఉన్నారో, యజ్ఞము పట్ల నిజాయితీగా ఉన్నారో, ఏదీ దాచి పెట్టరో, ఆ పిల్లల పట్ల తండ్రికి చాలా గౌరవము ఉంది. గౌరవము ఉన్న కారణముగా వారిని ప్రేమ చేసి నిలబెడుతూ ఉంటారు. వారిని సేవకు కూడా పంపిస్తారు. పిల్లలు సత్యము వినిపించి శ్రీమతము తీసుకునే తెలివి కలిగి ఉండాలి.

**పాట:- సభలో జ్యోతి వెలిగింది...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. అంతర్ముఖులుగా అయి శరీర భానము నుండి అతీతముగా ఉండే అభ్యాసము చేయాలి, ఆహార-పానీయాలను, నడత-నడవడికను తీర్చిదిద్దుకోవాలి, కేవలం స్వయాన్ని సంతోషపరచుకుంటూ నిర్లక్ష్యులుగా అవ్వకూడదు.
2. ఇక్కడ చాలా ఎత్తుకు ఎక్కాలి, అందుకే చాలా-చాలా జాగ్రత్తగా నడుచుకోవాలి. ఏ కర్మనైనా సరే జాగ్రత్తగా చేయాలి. అహంకారములోకి రాకూడదు. తప్పుడు కర్మలు చేసి శిక్షలను తయారుచేసుకోకూడదు. మేము ఈ లక్ష్మీ-నారాయణుల వలె తయారవ్వాల్సిందే అని కంకణం కట్టుకోవాలి.

**వరదానము:- ఆత్మికత యొక్క శ్రేష్ఠ స్థితి ద్వారా వాతావరణాన్ని ఆత్మికముగా తయారుచేసే సహజ పురుషార్థీ భవ**

ఆత్మికత యొక్క స్థితి ద్వారా తమ సేవాకేంద్రము యొక్క వాతావరణాన్ని ఎంత ఆత్మికముగా తయారుచెయ్యండి అంటే దాని ద్వారా స్వయానికి మరియు వచ్చేటువంటి ఆత్మలకు సహజముగా ఉన్నతి జరగాలి ఎందుకంటే ఎవరైతే బయటి వాతావరణము నుండి అలసిపోయి వస్తారో, వారికి ఎక్స్‌ట్రా సహయోగము యొక్క అవసరము ఉంటుంది, అందుకే వారికి ఆత్మిక వాయుమండలము యొక్క సహయోగాన్ని అందించండి. సహజ పురుషార్థులుగా అవ్వండి మరియు ఆ విధంగా తయారుచెయ్యండి. ఈ స్థానము సహజముగానే ఉన్నతిని ప్రాప్తి చేయిస్తుంది అని వచ్చేటువంటి ప్రతి ఆత్మ అనుభవము చెయ్యాలి.

**స్లోగన్:- వరదానీగా అయ్యి శుభ భావన మరియు శుభ కామనల వరదానాన్ని ఇస్తూ ఉండండి.**

**<u>అవ్యక్త సూచనలు</u>**

**కంబైండ్ రూపము యొక్క స్మృతి ద్వారా సదా విజయులుగా అవ్వండి**

తండ్రి కంబైండ్‌గా ఉన్నారు, అందుకే ఉల్లాస-ఉత్సాహాలతో ముందుకు వెళ్ళండి. బలహీనతలను, నిరాశలను తండ్రికి అప్పజెప్పేయ్యండి, మీ వద్ద పెట్టుకోకండి. మీ వద్ద కేవలము ఉల్లాస-ఉత్సాహాలను మాత్రమే పెట్టుకోండి. సదా ఉల్లాస-ఉత్సాహాలలో నాట్యము చేస్తూ ఉండండి, పాటలు పాడుతూ ఉండండి మరియు బ్రహ్మా భోజనము చేస్తూ ఉండండి.

"మురళి సారము"

11-04-25 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

## "మధురమైన పిల్లలూ - ఇప్పుడు ఈ నాటకము పూర్తవుతుంది, మీరు తిరిగి ఇంటికి వెళ్ళాలి, కావున ఈ ప్రపంచము పట్ల మమకారాన్ని తొలగించండి, ఇంటిని మరియు కొత్త ప్రపంచాన్ని స్మృతి చేయండి"

**ప్రశ్న:-** దానము యొక్క మహత్వము ఎప్పుడు ఉంటుంది, దానికి ప్రతిఫలము ఏ పిల్లలకు లభిస్తుంది?

**జవాబు:-** ఎప్పుడైతే దానము చేసిన వస్తువు పట్ల మమకారము ఉండదో, అప్పుడు దానము యొక్క మహత్వము ఉంటుంది. ఒకవేళ దానము చేసిన తరువాత అది గుర్తుకు వచ్చినట్లయితే, దానికి ప్రతిఫలము లభించదు. దానము చేసేదే మరుసటి జన్మ కోసము, అందుకే ఈ జన్మలో మీ వద్ద ఏదైతే ఉందో, దాని పట్ల ఉన్న మమకారాన్ని తొలగించండి. ట్రస్టీగా అయి సంభాళించండి. ఇక్కడ మీరు ఏదైతే ఈశ్వరీయ సేవలో ఉపయోగిస్తారో, హాస్పిటల్ లేక కాలేజీని తెరుస్తారో దాని ద్వారా అనేకుల కళ్యాణము జరుగుతుంది, దానికి ప్రతిఫలముగా 21 జన్మల కొరకు లభిస్తుంది.

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. స్వ చింతనలో మరియు చదువులో నిమగ్నమై ఉండాలి. ఇతరులను చూడకూడదు. ఒకవేళ ఎవరైనా మంచిగా మాట్లాడకపోతే ఒక చెవితో విని ఇంకొక చెవితో వదిలేయాలి. అలిగి చదువును విడిచిపెట్టకూడదు.
2. జీవిస్తూ సర్వస్వాన్ని దానము చేసి మీ మమకారాన్ని తొలగించుకోవాలి. పూర్తిగా వీలునామా చేసి ట్రస్టీగా అయి తేలికగా ఉండాలి. దేహీ-అభిమానులుగా అయి సర్వ దైవీ గుణాలను ధారణ చేయాలి.

**వరదానము:- భిన్నత్వాన్ని సమాప్తం చేసి ఐక్యతను తీసుకువచ్చే సత్యమైన సేవాధారీ భవ**

బ్రాహ్మణ పరివారం యొక్క విశేషత ఏమిటంటే - అనేకమంది ఉన్నా కూడా ఏకత. మీ ఐక్యత ద్వారానే మొత్తం విశ్వంలో ఏక ధర్మము, ఏక రాజ్యము యొక్క స్థాపన జరుగుతుంది అందుకే విశేషంగా అటెన్షన్ ఉంచి భిన్నత్వాన్ని తొలగించండి మరియు ఐక్యతను తీసుకురండి, అప్పుడు సత్యమైన సేవాధారులు అని అంటారు. సేవాధారులు స్వయము కోసము కాదు, సేవ కోసము ఉంటారు. స్వయానికి సంబంధించినదంతా సేవ కోసము స్వాహా చేస్తారు, ఏ విధంగా సాకార తండ్రి సేవలో ఎముకలను సైతం స్వాహా చేసారో, అలా మీ ప్రతి కర్మేంద్రియము ద్వారా సేవ జరుగుతూ ఉండాలి.

**స్లోగన్:- పరమాత్మ ప్రేమలో నిమగ్నమైనట్లయితే దుఃఖాల ప్రపంచాన్ని మర్చిపోతారు.**

**అవ్యక్త సూచనలు**

**కంబైండ్ రూపము యొక్క స్మృతి ద్వారా సదా విజయులుగా అవ్వండి**

కంబైండ్‌గా ఉండేవారము, కంబైండ్‌గా ఉన్నాము మరియు కంబైండ్‌గా ఉంటాము అన్నదానిని సదా స్మృతిలో పెట్టుకోండి. అనేక సార్లుగా ఉన్న కంబైండ్ స్వరూపాన్ని వేరు చేసేంతటి శక్తి ఎవ్వరికీ లేదు. ప్రేమకు గుర్తు కంబైండ్‌గా ఉండటము. ఇదే ఆత్మ మరియు పరమాత్మ కలిసి ఉండడము. పరమాత్మ అయితే ఎక్కడున్నా తోడును నిర్వర్తిస్తారు మరియు ప్రతి ఒక్కరితో కంబైండ్ రూపము ద్వారా ప్రీతి యొక్క రీతిని నిర్వర్తిస్తారు.

12-04-25 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

## "మధురమైన పిల్లలూ - మీ ఈ బ్రాహ్మణ కులము పూర్తిగా అతీతమైనది, బ్రాహ్మణులైన మీరే నాలెడ్జ్‌ఫుల్, మీకు జ్ఞానము, విజ్ఞానము మరియు అజ్ఞానము గురించి తెలుసు"

**ప్రశ్న:-** ఏ సహజమైన పురుషార్థము ద్వారా పిల్లలైన మీ మనస్సు అన్ని వైపుల నుండి తొలగిపోతూ ఉంటుంది?

**జవాబు:-** కేవలము ఆత్మిక సేవలో నిమగ్నమవ్వండి, ఎంతెంతగా ఆత్మిక సేవను చేస్తూ ఉంటారో, అంతగా ఇతర విషయాల నుండి స్వతహాగా మీ మనసు తొలగిపోతూ ఉంటుంది. రాజ్యాన్ని తీసుకునే పురుషార్థములో నిమగ్నమవుతారు. కానీ ఆత్మిక సేవతో పాటు మీరు ఏ రచనను రచించారో, దానిని కూడా సంభాళించాలి.

**పాట:- ఎవరైతే తండ్రితో ఉన్నారో...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. ఎంత సమయము లభిస్తే అంత సమయము ఈ ఆత్మిక సేవను చేయాలి. ఆత్మిక సేవ చేసే సంస్కారాన్ని అలవరచుకోవాలి. పతితులను పావనులుగా తయారుచేసే సేవను చేయాలి.
2. అంతర్ముఖులుగా అయి తండ్రిని స్మృతి చేయాలి. నోటి నుండి 'హే భగవంతుడా' అన్న పదాన్ని రానివ్వకూడదు. ఏ విధంగా తండ్రికి అహంకారము లేదో, అలా నిరహంకారులుగా అవ్వాలి.

**వరదానము:- మనసా సంకల్పాలు లేక వృత్తుల ద్వారా శ్రేష్ఠ వైబ్రేషన్ల సుగంధమును వ్యాపింపజేసే శివశక్తి కంబైండ్ భవ**

ఏ విధంగా ఈరోజుల్లో స్థూల సుగంధపు సాధనాల ద్వారా గులాబీ, చందనము లేక భిన్న భిన్న రకాల సుగంధాన్ని వ్యాపింపజేస్తారో, అలా మీరు కూడా శివశక్తి కంబైండ్ స్వరూపంగా అయి మనసా సంకల్పాలు లేక వృత్తి ద్వారా సుఖశాంతులు, ప్రేమ, ఆనందము యొక్క సుగంధాన్ని వ్యాపింపజేయండి. రోజూ అమృతవేళ భిన్న భిన్న శ్రేష్ఠ వైబ్రేషన్ల ఫౌంటేన్‌ల వలె ఆత్మలపై పన్నీరు జల్లును కురిపించండి. కేవలం సంకల్పము అన్న ఆటోమేటిక్ స్విచ్‌ను ఆన్ చేసినట్లయితే విశ్వంలో అశుద్ధ వృత్తుల దుర్గంధము ఏదైతే ఉందో అది సమాప్తమైపోతుంది.

**స్లోగన్:- సుఖదాత ద్వారా సుఖము యొక్క భాండాగారము ప్రాప్తమవ్వడమే వారి ప్రేమకు గుర్తు.**

### <u>అవ్యక్త సూచనలు</u>

### కంబైండ్ రూపము యొక్క స్మృతి ద్వారా సదా విజయులుగా అవ్వండి

శక్తులకు ఎంత శక్తి ఉందో అంతగానే శక్తులకు ఎంతైతే శక్తి ఉందో అంతగానే పాండవులకు కూడా గొప్ప శక్తి ఉంది, అందుకే చతుర్భుజుని రూపాన్ని చూపించారు. శక్తులు మరియు పాండవులు, ఈ ఇరువురి యొక్క కంబైండ్ రూపము ద్వారానే విశ్వ సేవ యొక్క కార్యములో సఫలత ప్రాప్తిస్తుంది, అందుకే సదా ఒకరికొకరు సహయోగులుగా అయ్యి ఉండండి. బాధ్యతా కిరీటము ఎల్లప్పుడూ ధరించి ఉండాలి.

13-04-25 ప్రాతః మురళి ఓంశాంతి "అవ్యక్తబాప్‌దాదా" రివైజ్-31-12-2004 మధువనం

## "ఈ సంవత్సరము ప్రారంభము నుండి అనంతమైన వైరాగ్య వృత్తిని ఇమర్జ్ చేసుకోండి, ఇదే ముక్తిధామము యొక్క గేట్‌కు తాళము చెవి"

- ఈ రోజు నవయుగ రచయిత అయిన బాప్‌దాదా తమ పిల్లలతో కొత్త సంవత్సరాన్ని జరుపుకునేందుకు వచ్చారు.
- ప్రపంచ పరిస్థితులను చూస్తూ ఇప్పుడు విశేషంగా తమ రెండు స్వరూపాలను ఇమర్జ్ చేసుకోండి, ఆ రెండు స్వరూపాలు ఏమిటంటే – ఒకటేమో సర్వుల పట్ల దయార్ద్రహృదయులుగా మరియు కళ్యాణకారులుగా ఉండటము, మరియు రెండవది ప్రతి ఆత్మ పట్ల సదా దాత పిల్లలుగా మాస్టర్ దాతలుగా ఉండటము.
- స్వ స్థితిలో కూడా విశేషంగా నాలుగు విషయాలను చెక్ చేసుకోండి – దీనినే తీవ్ర పురుషార్థము అని అంటారు. మొదటి విషయము – నిమిత్త భావము ఉందా? సేవలో కానీ, స్థితిలో కానీ, సంబంధ-సంపర్కములో కానీ ముఖము మరియు నడవడిక నిమిత్త భావము కలదిగా ఉండాలి. రెండవ విశేషత – నిర్మాన భావన. నిమిత్తము మరియు నిర్మాన (నిరహంకార) భావముతో నిర్మాణము చెయ్యడము. మూడు విషయాలను విన్నారు – నిమిత్తము, నిర్మానము మరియు నిర్మాణము మరియు నాల్గవ విషయము – నిర్వాణము. ఎప్పుడు కావాలంటే అప్పుడు నిర్వాణధామానికి చేరుకోవాలి. ఎందుకంటే స్వయం నిర్వాణ స్థితిలో ఉన్నప్పుడే ఇతరులను నిర్వాణధామానికి చేర్చగలరు.
- ఎప్పుడైతే పూర్తిగా అనంతమైన వైరాగిగా అవుతారో, వృత్తిలో కూడా వైరాగి, దృష్టిలో కూడా అనంతమైన వైరాగి, సంబంధ-సంపర్కాలలో, సేవలో అన్నింటిలో అనంతమైన వైరాగి... అప్పుడే ముక్తిధామము యొక్క తలుపు తెరుచుకుంటుంది. అనంతమైన వైరాగ్య వృత్తి అనేది గేట్ తెరిచేందుకు తాళము చెవి.

### వరదానము:- ఏకాగ్రతా అభ్యాసము ద్వారా ఏకరస స్థితిని తయారుచేసుకునే సర్వ సిద్ధి స్వరూప భవ

ఎక్కడైతే ఏకాగ్రత ఉంటుందో, అక్కడ స్వతహాగానే ఏకరస స్థితి ఉంటుంది. ఏకాగ్రత ద్వారా సంకల్పాలు, మాటలు మరియు కర్మలలో వ్యర్థము సమాప్తమవుతుంది మరియు సమర్థత వస్తుంది. ఏకాగ్రత అనగా ఒకే శ్రేష్ఠ సంకల్పంలో స్థితులవ్వటము. ఈ ఒక్క బీజము రూపీ సంకల్పంలో మొత్తం వృక్షం రూపీ విస్తారం ఇమిడి ఉంది. ఏకాగ్రతను పెంచుకున్నట్లయితే అన్ని రకాల అలజడులు సమాప్తమవుతాయి. సంకల్పాలు, మాటలు మరియు కర్మలు అన్నీ సహజంగా సిద్ధిస్తాయి, ఇందుకొరకు ఏకాంతవాసులుగా అవ్వండి.

### స్లోగన్:- ఒకసారి చేసిన పొరపాటు గురించి పదే-పదే ఆలోచించటము అనగా మరకపై మరకను వేసుకోవడము, అందుకే గతించినదానికి బిందువును పెట్టండి.

### <u>అవ్యక్త సూచనలు</u>

### కంబైండ్ రూపము యొక్క స్మృతి ద్వారా సదా విజయులుగా అవ్వండి

ఎలాగైతే ఈ సమయంలో ఆత్మ మరియు శరీరం కంబైండ్‌గా ఉన్నాయో, అలా తండ్రి మరియు మీరు కంబైండ్‌గా ఉండండి. కేవలం 'నా బాబా' అన్నదానిని గుర్తుంచుకోండి. మీ మస్తకముపై సదా వారి తోడును సూచించే తిలకం పెట్టుకోండి. సౌభాగ్యవంతులు ఎవరైతే ఉంటారో, తోడుగా ఉంటారో వారు ఎప్పుడూ తిలకాన్ని మర్చిపోరు. కనుక సహచరుడిని సదా తోడుగా పెట్టుకోండి. ఒకవేళ కలిసి ఉంటే కలిసి వెళ్తారు. కలిసి ఉండాలి, కలిసి వెళ్ళాలి, ప్రతి క్షణం, ప్రతి సంకల్పంలో తోడుగా ఉండనే ఉండాలి.